batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

14 నవంబర్ 2026
శనివారం

తాజా వార్తల సద్దిమూట

యూనిఫామ్‌లో ఉన్న క్రిమినల్..!

సజ్జనార్‌పై సీబీఐ మాజీ డైరెక్టర్ సంచలన ఆరోపణలు..

హైదరాబాద్ పోలీస్ కమిష నర్‌గా పనిచేసిన వీసీ సజ్జనార్‌ను బదిలీ చేయడంపై సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సజ్జనార్ బదిలీ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

– హైదరాబాద్, బతుకమ్మ


2 లో



- రెవెన్యూ కార్యాలయాల్లో తనిఖీలు
- ధరణి పోర్టల్‌లో అక్రమాలపై ఫిర్యాదులు
- తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ ఉద్యోగుల విచారణ

ధరణి అక్రమాలపై సీబీఐడీ కన్ను

2 లో

గత కొన్ని రోజులుగా సీఎంఆర్ కుంభకోణంపై నజర్ వేసిన సిఐడి అధికారులు ధరణి అక్రమాలపై ద-ష్టి సారించారు. రాష్ట్రంలో దాదాపు 14 రైసుమిల్లులపై కేసు నమోదు చేసి అందులో 17 మందిని అరెస్టు చేసిన సిఐడి అధికారులు తాజాగా ధరణి అక్రమాలపై విచార ణకు దిగడం కలకలం రేపింది. ఇటీవల కాలంలో కొత్త ప్రభుత్వం హయంలో తెచ్చిన భూభారతి పోర్టల్ లో అక్రమాలు వెలుగు చూశా యి. గత ప్రభుత్వ హయంలో తెచ్చిన ధరణి పోర్టల్ లో జరిగిన మార్పులపై రాష్ట్ర వ్యాప్తంగా సిఐడి విచారణకు ఆదేశాలు వెలువడ్డాయి. దానితో సిఐడి అధికారులు ప్రధానంగా ఇటీవల కాలంలో ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే, 22ఏ నిషేదిత భూ ముల జాబితా ద్వారా అక్ర మాలు జరిగాయని నిర్ధార ణకు వచ్చింది. అందులో ఆనాడు తహసీల్దార్లుగా ఉండి ధరణి భూముల అక్రమాలకు వెన్నుదన్నుగా ఉన్న వారి కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది.

– నిజామాబాద్, బతుకమ్మ



పరిద్‌పేట సర్పంచ్
జీడిపల్లి నరసింహారెడ్డి అరెస్ట్

- జీపీలో అవినీతిపై పాలకవర్గం గతంలో ఆందోళన
- విచారణలో అవినీతి వాస్తవం అని వెల్లడి


2 లో

కామారెడ్డి జిల్లాలో సర్పంచ్ అరెస్ట్ కలకలం రేపింది. అధి కార పార్టీ నేత అరెస్ట్ సంచలనం సృష్టించింది. కామా రెడ్డి జిల్లాలో సర్పంచ్ అవినీతి పై మొత్తం పాలకవర్గం ఆందోళన నేపథ్యం లో విచారణ జరిపిన అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు శుక్రవారం అవినీతికి పాల్పడిన జీడిపల్లి నరసింహా రెడ్డిని పోలీస్ లు అరెస్ట్ చేసారు .

– కామారెడ్డి, బతుకమ్మ

అసిస్టెంట్ కలెక్టర్‌తో కలిసి
ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ల తనిఖీ
లైసెన్స్ లేని నిర్వహకులకు నోటీసులు.. సీజ్

2 లో



నందిపేట్ మండల కేంద్రంలో అసిస్టెంట్ కలెక్టర్ సాయి సురేష్ ఆహార భద్రతా అధికారి జీ నవితలు సంయుక్తంగా తనికీలు నిర్వహించారు.

– నందిపేట్, బతుకమ్మ




2 లో

కామారెడ్డి బల్ధియా సమావేశం
రసాభాస

సమస్యలు పరిష్కరించాలని పోడియం ముందు బీజేపీ కౌన్సిలర్ల నిరసన

మాదిగ ఎంప్లాయిస్ జాగృతి ఆధ్వర్యంలో
మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు సన్మానం


2 లో

ధరణి అక్రమాలపై సీఐడి కన్ను

కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా జరిగిన మార్పులకు బాధ్యులను చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరు తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీలు నిర్వహించారు. అందులో గతంలో ధరణి ఆపరేటర్ గా పని చేసిన వారిని, ప్రస్తుతం భూభారతి పోర్టల్ కు ఆపరేటర్ గా పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లను విచారణ చేపట్టారు. శుక్రవారం ఉదయం ఆయా ఆపరేటర్లకు ఇళ్ళ వద్ద నుంచే సిఐడి అధికారులు హైదరాబాద్ తరలించి విచారణ చేయడం కలకలం రేపింది. నిషేదిత భూముల జాబితాలో కొన్ని అవసరం లేకున్నా సర్వే నంబర్లను చేర్చి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. అంతేగాకుండా నిషేదిత భూములకు ఎన్ వోసీ ఇచ్చి రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలోనే అధికార యంత్రాంగం, సీసీఎల్ఏ నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సిఐడి అధికారులు శుక్రవారం విచారణ చేపట్టడం కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లా చందూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. గతంలో పని చేసిన తహసీల్దార్ హయంలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ధరణి రికార్డులను పరిశీలించారు. గత ఎమ్మార్వో హయంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, నిషేదిత భూముల జాబితా, 22 ఏ లో ఉన్న భూముల వివరాలను పరిశీలించారు. అప్పటి ధరణి ఆపరేటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం భూభారతిలో ఆపరేటర్ గా పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ను కూడా అదుపులోకి తీసుకుని విచారణకు తరలించారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో గతంలో రెవెన్యూ శాఖకు రావాల్సిన రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీని ఎగ్గొట్టి జరిగిన రిజిస్ట్రేషన్లతో పాటు అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో అప్పటి తహసీల్దార్లు సంతోష్ రెడ్డి, ఆనంద్ లు సస్పెండ్ అయిన విషయం తెల్సిందే. అదే మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా పలు తహసీల్ కార్యాలయాల్లో తతంగాలు జరిగినట్లు సీసీఎల్ఏ అధికారులు గుర్తించారు. వారిచ్చిన సమాచారం మేరకే రాష్ట్రంలో ప్రభుత్వానికి రావాల్సిన ఫీజులను ఎగ్గొట్టడం గానీ, నిషేదిత భూములను రిజిస్ట్రేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకునేందుకు ముందుగా కంప్యూటర్ ఆపరేటర్లను విచారిస్తున్నట్లు తెలిసింది. వారిచ్చే స్టేట్ మెంట్ ఆధారంగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా ఉన్న తహసీల్దార్లను కూడా విచారణకు పిలుస్తారని తెలిసింది. ఈ వ్యవహారం ఇప్పుడు రెవెన్యూ శాఖలో కలకలం రేపుతుంది.

మాదిగ ఎంప్లాయిస్ జాగృతి ఆధ్వర్యంలో
మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు సన్మానం

హైదరాబాద్, బతుకమ్మ : గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమం శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు మాదిగ ఎంప్లాయిస్ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ సెక్రటేరియట్ లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విద్యా , ఉద్యోగాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంజేఎస్ సృష్టి కర్త డా. విశారదన్ మహారాజ్, రాష్ట్ర మాదిగ ఉద్యోగ అధ్యక్షులు రవీందర్ , రాష్ట్ర మాదిగ జాగృతి అధ్యక్షులు అంజయ్య, సంతోష్ మహారాజ్, రాజు , జనార్దన్ , భాస్కర్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, రాజ్ కమల్, లింగస్వామి మహారాజ్,అంబేద్కర్ ,రాజేష్ మహారాజ్, సాయి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుంపు మేస్త్రీతో గుంటనక్క కుమ్మక్కు

సిస్మిక్ జోన్ లో మల్లన్న సాగర్.. ఎన్ జీఆర్ఐ హెచ్చరించినా వినలే

బ్లాస్టింగ్స్ పేరుతో హైడ్రామా

నిమ్స్ లో గుంటనక్క వంద కోట్ల అవినీతిపై ఆధారలిస్తున్న.. విచారణ చేయించండి

హరీశ్ నీళ్ల దొంగ, నిధుల దొంగనే మాత్రమే కాదు..బొగ్గు దొంగ కూడా!

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత







సిద్దిపేట, బతుకమ్మ : గుంటనక్క, గుంపుమేస్త్రీ ఇద్దరు కుమ్మక్కు అయ్యారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. హరీష్ రావు పాలవ్యాపారం నుంచి నిమ్స్ స్కామ్ వరకు అవినీతి అంశాలపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవటం లేదని విమర్శించారు. శుక్రవారం సిద్దిపేట రంగధాంపల్లి చౌరస్తాలోని అమర వీరుల స్తూపం సమీపంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి కవిత, అనిల్ దంపతులు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయకమ్మ సాగర్ లలో హరీష్ రావు చేసిన అవినీతిని వివరించారు. నిమ్స్ లో జరిగిన వందకోట్ల స్కామ్ పై ఆధారాలు పంపిస్తే చర్యలు తీసుకునే దమ్ము ముఖ్యమంత్రి కి ఉందా అని సవాల్ విసిరారు. మల్లన్న సాగర్ వద్ద భూకంపం పొంచి ఉందన్న నివేదికను బుట్ట దాఖలు చేశారని చెప్పారు. కొండపోచమ్మ సాగర్ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఈ నెల 19న సిద్దిపేటకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దమ్ముంటే సిద్దిపేటలో హరీష్ రావు అవినీతిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించాలన్నారు. మళ్లీ అమ్మాయ్యాలు తీసుకొని వదిలేస్తే మాత్రం ప్రజలు మిమ్మల్ని నమ్మారన్నారు. సిద్దిపేటకు తామే స్వాతంత్రం తెస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా అవినీతికి పాల్పడిన హరీశ్ రావును ప్రజా జీవితంలో లేకుండా చేస్తామని చెప్పారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సిద్దిపేట ప్రజలు మాత్రం స్వేచ్ఛ, స్వాతంత్రం లేకుండా బతుకుతున్నారని.. ఇక్కడ టీఆర్ఎస్ జెండా ఎగురవేసి వారికి స్వాతంత్రాన్ని తెస్తామన్నారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి అన్న చందంగా కేసీఆర్ సిద్దిపేటను హరీశ్ రావుకు ఇస్తే పూర్తిగా ఈ ప్రాంతాన్నే దోచుకోవడం మీదే ఆయన దృష్టి పెట్టారన్నారు. భూమి, నీళ్లు, బొగ్గు ఇలా ఏదీ వదలకుండా అవినీతి చేశాడని చెప్పారు. అవినీతి పరుడు మాత్రమే కాదు.. బొగ్గును కూడా వదలని దొంగ అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తిని ప్రజా జీవితంలో కొనసాగనివ్వడం మంచిది కాదన్నారు.సిస్మిక్ జోన్ లో మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మిస్తున్నారని ఎన్ జీఆర్ఐ హెచ్చరించినా అప్పటి ఇరిగేషన్ మంత్రి వినలేదని తెలిపారు. మల్లన్న సాగర్ నిర్మాణంలో లోపాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని తెలిపారు. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు కోసం చేస్తున్న బ్లాస్టింగ్స్ తో మల్లన్న సాగర్ కట్ట దెబ్బతింటుందని కొత్త నాటకానికి తెరతీశారని అన్నారు. భూకంప ముప్పు నుంచి రక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ జీఆర్ఐ హెచ్చరించిందని గుర్తు చేశారు. ఆ సంస్థ ఇచ్చిన నివేదికను పట్టించుకోకుండా 6 వేల కోట్ల ప్రాజెక్ట్ ను 9 వేల కోట్లకు పెంచి అడ్డగోలుగా అవినీతి చేశారన్నారు. మల్లన్న సాగర్, కోండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు సరైన పరిహారం ఇవ్వలేదన్నారు. రంగనాయకమ్మ సాగర్ భూమి మునిగిపోతుందని రైతులను భయపెట్టి వాళ్ల నుంచి తక్కువ ధరకు 14 ఎకరాలు కొట్టేసి అక్కడ ఫాం హౌస్ నిర్మించుకున్నాడని చెప్పారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మల్లన్న సాగర్ కు నీటిని తరలించే పనుల డిజైన్ లలో మార్పులు చేసి రూ. 1700 కోట్ల అంచనా వ్యయాన్ని పెంచారని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీష్ రావు నిమ్స్ హాస్పిటల్ లో వందకోట్ల స్కామ్ చేశారని కవిత చెప్పారు. వాటికి సంబంధించి అన్ని ఆధారాలను తనకు హాస్పిటల్ లోని ఉద్యోగులే పంపించారన్నారు. గవర్నింగ్ కౌన్సిల్ బాడీ మీటింగ్ లేకుండానే, ఉద్యోగులతో మాట్లాడకుండానే మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్పి రూ. 25 కోట్లు వేరే ఖాతాలకు మళ్లించాడన్నారు. మొత్తంగా నిమ్స్ లో ఆయన వందకోట్ల స్కామ్ చేశారని చెప్పారు. ఆ మీటింగ్ కు సంబంధించి మినిట్స్, వివరాలన్నీ కూడా తన వద్ద ఉన్నాయన్నారు. ఈనెల 19న సిద్దిపేటకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిమ్స్ అక్రమాలపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.హరీష్ రావు బొగ్గును కూడా వదలని దొంగ అని కవిత అన్నారు. హైదరాబాద్ లో కాకుండా సిద్దిపేటలోనూ ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారని చెప్పారు. బొగ్గు డంపింగ్ యార్డుల పేర్లతో పర్మిషన్లు తీసుకొని వాటిలో కూడా అవినీతి చేశారని చెప్పారు. మహారాష్ట్ర నుంచి బొగ్గు తెస్తామని పర్మిషన్ తెచ్చుకొని సింగరేణి నుంచి అక్రమంగా బొగ్గు సరఫరా చేస్తున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ అవినీతిలో పైసా భాగస్వామ్యం లేదు


పదేళ్లు పరిపాలన చేసిన బీఆర్ఎస్ కుటుంబంలో సభ్యురాలినైనప్పటికీ వారి అవినీతిలో తనకు పైసా భాగస్వామ్యం లేదని కవిత స్పష్టం చేశారు. తాను ఏదైనా పనికోసం పైరవీలు చేసినట్లైనా, కేసీఆర్ ని ఏదైనా పనికోసం అడిగినట్లైనా నిరూపించాలన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ చుట్టు ఎంతో మంది కుటుంబ సభ్యులు, ఇతర నేతలకు భూములు వచ్చాయని ఆ వివరాలను మీడియాకు చూపించారు. ఆ ప్రాంతంలో తనకు గానీ తన కుటుంబ సభ్యులకు గానీ ఒక్క ఎకరా భూమి లేదన్నారు. తాను అఫిడవిట్ లో చూపించిన దాని కన్నా గజం స్థలం ఎక్కువగా ఉన్న ప్రభుత్వానికే రాసిస్తానని చెప్పారు.

అసిస్టెంట్ కలెక్టర్‌తో కలిసి
ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

శుక్రవారం 6 ఫాస్ట్ ఫుడ్సెంటర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో లైసెన్స్‌లేకుండా వ్యాపారం, సింథటిక్ రంగుల వాడకం, మిగిలిపోయిన ఆహారాన్ని వాడటం, పరిశుభ్రత లోపం లాంటి లోపాలను గుర్తించారు. ఫుడ్ లైసెన్స్ లేని ఆరు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల నిర్వహకులకు నోటీసులుజారీ చేశారు. లోపాలు సరిచేసే వరకు దుకాణాలనుమూసివేయాలని ఆదేశించారు సింథటిక్రంగులు,మిగిలిపోయిన ఆహారం వాడరాదని, పరిశుభ్రత పాటించాలని అధికారులు ఆదేశించారు



పరిద్‌పేట సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి అరెస్ట్



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని పరిద్ పేట గ్రామ సర్పంచ్ నర్సింహా రెడ్డి నాలుగు లక్షల ఐదువేల రూపాయలు అవినీతికి పాల్పడినట్లు తెలడంతో మచారెడ్డి పోలీసులు పరిధిపేట గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డిని అరెస్ట్ చేసి కామారెడ్డి జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. న్యాయ మూర్తి ఆదేశాల మేరకు నర్సింహా రెడ్డి ని కామారెడ్డి సబ్ జైలుకు తరలించారు .

యూనిఫామ్‌లో ఉన్న
క్రిమినల్

సజ్జనార్‌పై సీబీఐ మాజీ డైరెక్టర్ సంచలన ఆరోపణలు..

సజ్జనార్‌ను ఉద్దేశించి 'యూని ఫామ్‌లో ఉన్న క్రిమినల్' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. మాజీ సహోద్యోగిపై ఆరోపణలు చేయడం బాధ కలిగిస్తున్నప్పటికీ, ఇదే వాస్తవమని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేవలం బదిలీ చేయడం శిక్ష విధించినట్లు కాదని, బదిలీతో నేర స్వభావం పోదని వ్యాఖ్యానించారు. సజ్జనార్‌పై వచ్చిన ఆరోపణలు, ఆయన చేసినట్లు పేర్కొన్న చర్యలపై సమగ్ర విచారణ జరిపి, తప్పు నిర్ధారణ అయితే చట్టప్రకారం శిక్షించాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా సజ్జనార్‌ను హైదరాబాద్ సీపీ బాధ్యతల నుంచి తప్పించి ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ విభాగం డీజీగా నియమించింది. ఆయన స్థానంలో మహేశ్ భగవత్‌ను హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్‌గా నియమించింది. నాగేశ్వరరావు చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలం గాణ పోలీసు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

కామారెడ్డి బల్దియా సమావేశం రసాభాస

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి మున్సిపాలిటీ పాలకవర్గం సమా వేశం రసాభాసగా సాగింది. ఇటీవల బల్దియాలో అధికార పార్టీపై మిత్రపక్షమైన బీఆర్ఎస్ తిరుగుబాటు చేయగా శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో బీజేపీ అధికార పార్టీని నిలదీసింది. కామారెడ్డి పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు చెప్పి నా అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ కౌన్సిలర్లు పొడియం ముందు బైటాయించి నిరసన తెలిపారు. కామారెడ్డి బల్దియా సమావే శం అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి హాజరు కాగా చైర్ పర్సన్ ఉమారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డుల్లో పారిశుధ్య సమస్య, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాల ని కౌన్సిలర్లే అధికారులకు, కమిషనర్ కు పాలకవర్గంలో చెప్పినా పట్టిం చుకోకపోతే సమావేశాలు ఎందుకని మండిపడ్డారు. కాలనీల్లో సమస్యలు ఉంటే తిరుగలేకపోతున్నామని సంబంధిత సమస్యల ఫోటో లను ధరించి సమావేశంలో పొడియం ముందు బైటాయించి నిరసన తెలిపారు. బీజేపీ కౌన్సిలర్లు నేలపై కూర్చోని నిరసన తెలుపడంతో సమావేశం కాస్తా రసాభాసగా మారింది. సమస్యల పరిష్కారానికి స్పష్ట మైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని బీష్మించుక కూర్చున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు పరిష్కారం కోసం హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు.

ఆశవర్కర్లకు 18 వేల వేతనం చెల్లించాలి

సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పన

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని లేనియెడల డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు బడుగు బలహీన వర్గాలకు సేవలందిస్తున్నారని, గర్భిణీ బాలింతలకు అండగా నిలబడుతున్నారని, ప్రజలకు సీజనల్ వ్యాధులు అంటు వ్యాధులు శోకకుండా అరికడుతున్నారని అన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్నారని, అనేక సర్వేలలో ప్రభుత్వానికి సహకరిస్తున్నారని అటువంటి ఆశ వర్కర్లకు పెరుగుతున్న ధరలు



కనుగుణంగా వేతనాలు పెంచుతామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు జరపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల సమస్యల పరిష్కారం కొరకు ఆశా వర్కర్లు డిసెంబర్ 15 నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తాను ఇచ్చిన హామీలను అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని



కల్పించి, చనిపోయిన ఆశ వర్కర్లకు మట్టి ఖర్చులకు 50,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ను ఇవ్వాలని ,సంవత్సరానికి 20 రోజులు క్యాజువల్ లీవులను, ఆరు నెలల ప్రసూతి సెలవులను అమలు జరపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశాలకు జరపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, స్వప్న, రేణుక ,అనిత, సిఐటియు నాయకులు జంగా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిల విడుదలకు టీఎన్ఎస్ఎఫ్ నిరసన ర్యాలీ

విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయాలను పూర్తిగా విడుదల చేయాలని కోరుతూ 5000 ల మంది విద్యార్థులతో నిరసన,భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కోర్సులు పూర్తి చేసుకున్నప్పటికీ వారి సర్టిఫికెట్స్



కళాశాలలోనే ఉండిపోవడంతో ఉన్నత విద్యకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఓబీసీ విద్యార్థులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యాచరనను రూపొందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ నీల బాలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన ఫీజు బకాయలను విడుదల చేయకుండా,ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన వాటినే విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుందిన్నారు. కమిషన్లు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుబకాయలు ఇవ్వడం జరిగిందని, పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కళాశాలలకు ఫీజుబకాయలు విడుదల కావడం జరిగితే కామారెడ్డికి ఎందుకు విడుదల చేయలేదు అని ప్రశ్నించారు.33 జిల్లాలలో కొన్ని జిల్లాలలోని కళాశాలలకు విడుదల చేసి,మరికొన్ని జిల్లాల కళాశాలలకు ఫీజు బకాయలు విడుదల చేయకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.గతంలో ఫీజుబకాయలు చెల్లించాలని పోరాట బాట పట్టిన రేవంత్ రెడ్డి మరి ప్రస్తుతం విద్యార్థుల ఫీజు బకాయలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయకపోతే వేలాదిమంది విద్యార్థులతో ప్రజా భవన్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చౌట గణేష్, సవీందర్ నాయక్,మోతే రాజిరెడ్డి,కొత్త వినయ్ యూసుఫ్,మన్నన్,రవి కుమార్,అంజల్ రెడ్డి లు పాల్గొన్నారు.

సూపర్ బ్రెయిన్ యోగా వలన జ్ఞాపక శక్తి మెరుగుపడుతుంది

అందె జీవన్ రావు

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : సూపర్ బ్రెయిన్ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని పరిశోధనల ద్వారా తేలిందని, ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందె జీవన్ రావు వివరించారు. శుక్రవారం నిజామాబాద్ మండలంలోని కాలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్–నేత ఆధ్వర్యంలో " సూపర్ బ్రెయిన్ యోగా" అంశంపై రాష్ట్ర అవార్డు గ్రహీత గుండోళ్ళ అంతర్జాతీయ ప్రచారకులుగా పేరొందిన అందె జీవన్ రావు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ బ్రెయిన్ యోగా ప్రతినిత్యం చేయడం వలన విద్యార్థులలో జ్ఞాపక శక్తి, అభ్యసనం, సృజనాత్మకత, జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, సమస్యా పరిష్కారం, వ్యాధి నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది, సమస్యలు, ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. ఉదయం సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన రోజంతా పదునైన మనసుతో రోజువారీ కార్యక్రమములలో చురుకుగా పాల్గొనవచ్చున్నారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందిచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య మాట్లాడుతూ విద్యార్థులు సూపర్ బ్రెయిన్ యోగాను ప్రతి రోజు



ఆచరిస్తూ మేధో సంపత్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల సందేహాలకు అందె జీవన్ రావు సమాధానాలతో నివృత్తి చేశారు. అందె జీవన్ రావును సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించినారు. కార్యక్రమంలో భాగంగా విశ్రాంత డివిజనల్ పంచాయత్ అధికారి సురేందర్, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్రను వివరించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శోభా రాణి, విజయ, శేషు, శ్రీమన్నారాయణాచార్య, సత్యం, క్లబ్ పీఎస్ టీలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కి ఇస్సాపల్లి విద్యార్థి

ఆర్మూర్, బతుకమ్మ :సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ఇస్సాపల్లికి చెందిన లక్ష్మణ్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 బాయ్స్ వాలీబాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇస్సాపల్లి విద్యార్థి తెడ్డు లక్ష్మణ్ ప్రతిభ కనబర్చడంతో సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ఎన్నికయ్యారు. 13వ తేది నుంచి మూడు రోజుల పాటు జరిగే వాలీబాల్ పోటీలకు లక్ష్మణ్ ఎన్నిక కావడం తో పీఈటీ, రాజేష్ను, జడ్పీహెచ్ఎస్ ఇస్సాపల్లి ప్రధానోపాధ్యాయులు రాజగంగారాం, గ్రామ సర్పంచ్, ఉప్ప సర్పంచ్, వీడీసీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న
కార్మిక సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ సిటీ,బతుకమ్మ : నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ జిజిహెచ్ ఆసుపత్రి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, థర్డ్ పార్టీ, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆసుపత్రులలో కార్మికుల సంఖ్యను పెంచాలని ఈనెల 12 నుండి 28 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కారం చేయక పోతే సమ్మె నిర్వహించక తప్పదని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, హైమది, స్వరూప, సాయి తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో సీఎం, పీసీసీ, ఇంచార్జి వినయ్ రెడ్డి
చిత్ర పటానికి పాలభిషేకం....

పింఛన్లతో పేదలకు భరోసా.. కాంగ్రెస్ నాయకుల సంబరాలు



ఆలూర్, బతుకమ్మ : ఆలూర్ మండల కేంద్రంలో నూతనంగా 67 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు కావడంతో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కెర విజయ్, నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేదలకు, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్లు అందించడం ద్వారా ప్రభుత్వం సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కొత్తగా 67 మందికి పింఛన్లు మంజూరు కావడం ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కతో పాటు వినయ్ రెడ్డి,పార్టీ నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర విజయ్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉదయ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, నవనీత్, చిరంజీవి, భాస్కర్, రాము, కిషన్,శేఖర్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వంపై విమర్శలు

మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్..

కంచర్ల గ్రామం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరికలు..



భిక్కనూరు,బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆరోపించారు. భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన దాదాపు 20 కి పైగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని, ప్రస్తుత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు మళ్ళీ బీఆర్ఎస్ ను, కెసిఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. ముమ్మాటికి కామారెడ్డి నియోజక వర్గంలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్ అందే మహేందర్ రెడ్డి రాంచంద్రం కంచర్ల ఉపసర్పంచ్ రమేష్ మైపాల్ రెడ్డి బాపురెడ్డి నరేందర్ శ్రీనివాస్ గౌడ్ బిక్షపతి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్ట్‌అసిస్టెంట్ ప్రొఫేసర్ల చాక్ డౌన్

డిచ్ పల్లి, బతుకమ్మ:తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో చాక్డౌన్ నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం తెయూలో అధ్యాపకులు నిరసన తెలియజేస్తూ విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం వద్దకుచేరుకుని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగాకాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్స్ అమలు చేసినతర్వాతనే రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నోసంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల ఉద్యోగభద్రత,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వంతమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుభవిష్యత్తులో మరింత తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపైఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డా. గంగాకిషన్, దత్తహరి, కిరణ్ రాథోడ్, స్వామి, శ్రీనివాస్, రాజేష్, జలంధర్, రాజేశ్వరి, జ్యోత్స్న, అపర్ణ తదితరకాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధుల మంజూరుకు వినతి



రుద్రూర్, బతుకమ్మ: రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని శుక్రవారం అంబం (ఆర్) గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అంబం (ఆర్) గ్రామంలో సుమారు 3,000 మంది జనాభా నివసిస్తున్నారని, సంవత్సరాలుగా గ్రామంలో సరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మురుగునీరు నిలిచిపోవడం వల్ల దోమలు వ్యాపించి ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. ?అలాగే రుద్రూర్ మండల కేంద్రానికి వెళ్లే 4.5 కిలోమీటర్ల రహదారి పూర్తిగా అధ్వాన్నంగా మారిందని వివరించారు. ?గ్రామ ప్రజల ఇబ్బందులను తొలగించేదానికి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు, రోడ్డు మరమ్మతులకు తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారులో వార్డు సభ్యులు బడే రాము, కమ్మరి లక్ష్మణ్ బి.ఏ. పోశెట్టి తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



భీమ్ గల్, బతుకమ్మ :మండలం జాగీర్యాల గ్రామంలో నూతనంగా మంజూరైన 10 ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ భూమిపూజ చేశారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరమని, వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాద్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

28.30 క్వింటాళ్ల
పీడీఎస్ బియ్యం పట్టివేత

మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 28.30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. గ్రామంలోని 33వ నంబర్ రేషన్ షాపుపై పక్కా సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని మండల ఉప తహశీల్దార్ పద్మావతికి అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో సంబంధిత రేషన్ డీలర్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఇన్సిట్యూషనల్ డెలివరీలను పెంచాల్సిందే...

సమన్వయంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా రాజశ్రీ





నిజామాబాద్ సిటి, బతుకమ్మ:ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచుతూ, సిజేరియన్ శస్త్ర చికిత్సలను తగ్గిస్తూ, సాధారణ ప్రసవాలను పెంచడానికి అన్ని రకాల చర్యలు సమన్వయంతో తీసుకో వాల్సిన అవసరం ఉంది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా రాజశ్రీ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ,వైద్య విధాన పరిషత్ సంయుక్త సమావేశం డిఎంహెచ్ఓ చాంబర్ లో శుక్రవారం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ శాఖల మధ్య సమన్వయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ డి సి హెచ్ ఎస్ పి శ్రీనివాస్ ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ. ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రిలో ఉన్నటువంటి హెల్ప్ డెస్క్ ల వద్ద ఈ డి డి లిస్టులు ఉండాలని అందులో నుండి తొమ్మిదవ నెల ఉన్న గర్భిణీ స్త్రీలను తరచూ ఫోన్ ద్వారా సంప్రదిస్తూ ఆసుపత్రిలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో సిజేరియన్ శస్త్ర చికిత్సలు పెరగకుండా ప్రాథమిక స్థాయిలోనే ప్రమాదకర లక్షణాలున్న గర్భిణీ స్త్రీలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ప్రతినెల 2000 ప్రసవాలు జరుగుతాయని, వీటి సంఖ్యను సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా జిల్లా ఆసుపత్రిలో, జరిగేల చూడాలన్నారు. దీనికి అన్ని సిహెచ్సిల వైద్యాధికారులు, ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్లు, వివిధ పిహెచ్సి ల నుంచి రిఫర్ చేయబడిన గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకొని ప్రసవ సేవలు అందేలా చూసినప్పుడు తప్ప కుండా ప్రభుత్వ ప్రసవాలు పెరుగుతాయ న్నారు. ప్రథమంగా ఆర్మూర్, డిచ్పల్లి, మోర్తాడ్ బోధన ,వర్ని, నవీపేట్ ఆస్పత్రులలో ప్రారంభించి, మిగతా అన్ని సిహెచ్సిలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారికి కేటాయించిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. దీనికోసం ఆశ, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్, డీజీవో మధ్య కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ప్రతి నర్సింగ్ ఆఫీసర్ వారి ఆసుపత్రుల్లో హెప్బీవీ వాక్సినేషన్ను, డైలీ ఇమునైజేషన్ను ఇవ్వాల్సిందిగా సూచించారు. ప్రతి సిహెచ్సిలో నెలవారీ ప్రసవాలు, ఓపీ సంఖ్య, గర్భిణీ స్త్రీల పరీక్షలు లాంటి సాధారణ సేవల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి గురువారాన్ని గర్భిణీ స్త్రీల కోసం హై రిస్క్ డే గా గుర్తించామని ఆరోజు ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను డీజీవో వద్దకు పరీక్షల నిమిత్తం పంపాలని తెలియజేశారు. ప్రసవాల జాబితాను ఎం సి హెచ్ పోర్టల్ లో నమోదు చేయకముందే ప్రసవ ప్రణాళికను, కేటాయించిన ఫెసిలిటీని నమోదు చేయాలన్నారు. మొత్తం ప్రసవాల సంఖ్య అన్లైన్ ప్రసవాల వివరాలు ఒకటిగా ఉండాలన్నారు. ప్రసవాలను ప్రతిరోజు ఆన్లైన్లో అప్డేట్ చేయాల్సి ఉందన్నారు పెండింగ్ లేకుండా చూడాలని డీఈవో లకు సూచించారు. సిజేరియన్ శస్త్ర చికిత్సలు మాతృ మరణాల నియంత్రణకోసం జిల్లాస్థాయి మానిటరింగ్, సమన్వయ కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిబంధనల ప్రకారం కేవలం 30 శాతం శస్త్ర చికిత్సలు జరగాలని అందుకు భిన్నంగా శస్త్ర చికిత్సలను నియంత్రించాలని అన్నారు. క్షయ నియంత్రణ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు డిజిటల్ ఎక్స్రే సేవలు, న్యూట్రిషన్ కిట్లు, నిక్షేమిత్ర లుగా నమోదు కావాలన్నారు. పోషకాహారం కోసం డిబిటిని క్షయ వ్యాధిగ్రస్తులకు అందేలా చూడాలన్నారు. ఎల్ నినో సందర్భంగా ఏర్పడే ప్రతికూల ఎదుర్కొనుటకు ప్రణాళికలు రచించి రోగులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. నిమోనియా నియంత్రించుటలో భాగంగా ప్రతి ఆసుపత్రిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవానికి వచ్చిన గర్భిణీ స్త్రీల కోసం వెయిటింగ్ గదిని జి జి హెచ్ లో ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విద్య, డాక్టర్ రవీందర్, డాక్టర్ సికందర్ నాయక్, సూపరింటెండెంట్లు డాక్టర్ ప్రమీద, డాక్టర్ రాహుల్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ అరవింద్, డాక్టర్ బల్వీర్, డాక్టర్ వివేక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిఖరా, ఎస్ ఓ రాజేశ్వర్ ,డిహెచ్ఈ ఘన్యూర్ వెంకటేశ్వర్లు, హెల్ప్ డెస్క్ సి హెచ్ ఓ దయానందు, పీహెచ్ఎన్ నిర్మల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికార యాత్రలో మల్లన్న కారును ఢీకొన్న లారీ





హైదరాబాద్, బతుకమ్మ :బీసీ రాజ్యాధికార యాత్ర సమయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కారును లారీ ఢీకొట్టింది. ఈ సంఘటన శుక్రవారం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ మండలంలోని అన్నాజీపురం-- తిరుమలగిరి రోడ్డు సమీపంలో పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో టీజీ 30 టీ7596 రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన లారీ అకస్మాత్తుగా, అత్యంత వేగంగా వచ్చి మల్లన్న కారు టీజీ30 ఎల్ 4444 టయోటా ఫార్చునర్ కారును, అలాగే టీజీ30 టీ 7596 నంబర్ గల తెలుపు రంగు టాటా ఆల్ట్రోజ్ కారును బలంగా ఢీకొట్టింది. దానితో ఈ విషయం సంచలనంగా మారింది. బీసీ రాజ్యాధికార యాత్రను ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని పన్నగంతో లారీతో మల్లన్న కారును ఢీ కొట్టించి హత్య చేయాలని ప్లాన్ చేశారని ఆరోపణలు వచ్చాయి. మల్లన్న కారులో లేకపోవడంతో కారు నుజ్జు నుజ్జు కావడంతో పెను ప్రమాదం తప్పింది. రెండు కారులలో ఉన్న ముగ్గురు అమాయకులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. యాత్ర ఆపకపోతే చంపడానికి కూడా సిద్ధం అనే సంకేతాలు ఆధిపత్య వర్గం పంపిందని మల్లన్న వర్గీయులు ఆరోపిస్తున్నారు.

డీజీపీకి ఫిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న

యాదాద్రి జిల్లాలో జరుగుతున్న బీసీ రాజ్యాధికార యాత్ర సమయంలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర డీజీపీ సివి.ఆనంద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ బీసీల రాజకీయ, సామాజిక, రాజ్యాంగబద్ధమైన హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వారి హక్కుల సాధన కోసం ప్రజలను చైతన్యపరిచే లక్ష్యంతో చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్రలో పాల్గొంటున్న సమయంలో ఒక అత్యంత తీవ్రమైన, ఆందోళనకరమైన సంఘటన చోటుచేసుకుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. ఈ ఘటన తన వ్యక్తిగత భద్రతతో పాటు, బీసీ రాజ్యాధికార పాదయాత్రలో తనతో కలిసి పాల్గొంటున్న వ్యక్తుల భద్రతపై తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తోందని తెలిపారు. తన రాజకీయ కార్యకలాపాలను వ్యతిరేకిస్తున్న కొందరు వ్యక్తులు, వెనుకబడిన తరగతుల రాజకీయ సాధికారత కోసం తాను చేస్తున్న పోరాటాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రమాదాన్ని ఉద్దేశపూర్వకంగా సృష్టించి ఉండవచ్చని బలంగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. తనకు శారీరక హాని కలిగించడం లేదా తనను హత్య చేయడం లక్ష్యంగా ఈ ఘటనను పథకం ప్రకారం నిర్వహించి ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ లారీని ఉపయోగించి ముందస్తు ప్రణాళికతో తనపై దాడి చేసి ఉండే అవకాశాన్ని కొట్టిపారేయలేమని గట్టిగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన తీవ్రతను, తన ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకుని తక్షణమే తగిన సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేయాలని డీజీపీని కోరారు. ఈ ప్రమాదం వెనుక ఉద్దేశపూర్వకంగా, ముందస్తు ప్రణాళికతో వాహనాన్ని ఉపయోగించి దాడి చేసే కుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో కూడా సమగ్ర దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేశారు.డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయికి తగ్గకుండా ఒక సీనియర్ పోలీసు అధికారిని దర్యాప్తు బాధ్యతలకు నియమించాలని కోరారు.ఈ ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా విచారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఫోరం
ఏకగ్రీవంగా ఎన్నిక...

రుద్రూర్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి- మహేష్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా వార్డు మెంబర్స్ ఫోరం జిల్లా ఇంచార్జ్ కోర్బ సాయిలు, కో - ఇంచార్జ్ సిరికొండ కళ్యాణి ఆధ్వర్యంలో శుక్రవారం రుద్రూర్ మండల వార్డు మెంబర్స్ ఫోరాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షులుగా గొర్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కుర్మే బాలయ్య, ఉపాధ్యక్షులుగా విజయ్ కృష్ణ, కోశాధికారిగా విజయ్, సలహాదారులుగా ఎండి. ఇమ్రాన్, అనిల్, సభ్యులుగా జాకీర్, బిట్ల రాములు, నీరడి శంకర్, అనిత, జే.సాయిలు, దత్తాత్రి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి తోడ్పాటును అందించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ తుది దశకు చేరిందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేందుకు రాజకీయ పార్టీలు తోడ్పాటును అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఐడీఓసీలో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న చర్యలు, తదుపరి కార్యాచరణ గురించి వివరించారు. ఈ 26వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుం దని, నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ అవుతుందని తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో అబ్సెంట్, షిఫ్ట్, డెత్, డూప్లికేషన్ (ఏ.ఎస్. డీ.డీ) కారణాలతో పేర్లను తొలగించబడిన వారికి ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మరోమారు అవకాశం కల్పించబడు తోందని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న వారికి తాజాగా ఎన్యూమరేషన్ ఫారం తో పాటు అనేగ్జర్ – బి, అనేగ్జర్ – సి లను అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా బీ.ఎల్.ఓలు ఇళ్లకు వెళ్లి వారికి అందించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు



పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించబ డకూడదనే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఏ.ఎస్. డీ.డీ జాబితాలో ఉన్న వారి విషయంలో మరోమారు అవకాశం కల్పిస్తోందని అన్నారు. ఎక్కడైనా అర్హులైన వారి పేరు పొరపాటుగా తొలగించ బడితే, ఈ ప్రక్రియ ద్వారా తుది జాబితాలో చేర్చడం జరుగుతుంద న్నారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డూప్లికేషన్ జాబితాలో ఉన్న వారిని వ్యక్తిగతంగా, ఎస్.ఎం.ఎస్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దతు ధరలపై ఎమ్మెల్యేకు అవగాహన అవసరం

మద్దతు ధర బోనస్ తో కలిపి క్వింటాల్ కు రైతులకు రూ. 3,500 దక్కేలా చూడాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రైతులు తమ పంటకు కనీస ధర దక్కడం లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి దగ్గరికి వెళితే ఎంఎస్ పీ(మద్దతు ధర) కన్నా ఎక్కువగానే వస్తోంది కదా' అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం శోచనీయం, కనీస, గరిష్ట మద్దతు ధరల మధ్య తేడా తెలియని అజ్ఞాని రూరల్ ఎమ్మెల్యే అని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఎద్దేవా చేశారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ ఇందూరు జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 5.35 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేయడం జరిగిందన్నారు. ఈసారి దిగుబడి ఆశాజనకంగా ఉండి రికార్డు స్థాయిలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో పూర్తిగా ఆర్మూర్ సహా జిల్లాలోని మిగతా



ప్రాంతాల్లో సగం వరకు (దాదాపు 50%) పంట కోతలు పూర్తయి రైతులు తమ పంటను ఇప్పటికే సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లు, కమీషన్ ఏజెంట్లు, దళారులకు అమ్ముకున్నారు. ప్రారంభంలో పచ్చి సన్న వడ్లు క్వింటాల్‌కు రూ. 3,600 ధర పలకగా, ఇప్పుడు అమాంతం రూ. 2,700 కు పడిపోయింది. దీనివల్ల రైతులు తీవ్ర నష్టాలపాలవుతున్నారు. ఇంకా రైతుల వద్ద 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కనీసం 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేది. కానీ ఈసారి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద కేవలం కొబ్బరికాయలు కొట్టి ఫోటోలకు ఫోజులిచ్చిందే తప్ప కనీస ఏర్పాట్లు చేయలేదు. రైతులకు అవసరమైన బస్తాలు, సుతిలి, ట్రాన్స్పోర్ట్ వంటి సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, బాధ్యతను గాలికి వదిలేసిందని, రైతులకు సన్న వడ్లపై ఇస్తామన్న బోనస్‌ను ఎగవేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో వరి బియ్యానికి విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2,460కి తోడు, రైతుల డిమాండ్ మేరకు రూ. 3,000 వరకు ధర కల్పించి.. దానికి రూ. 500 బోనస్ కలిపి మొత్తం రూ. 3,500 కు పైగా రైతులకు దక్కేలా చూడాలని, ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిలోజీ నాయక్, బొబ్బిలి వేణు గోపాల్, పద్మారెడ్డి, నరేష్, అమంద్ విజయ్ కృష్ణ, ఎర్రం సుదీర్, బద్దం కిషన్, ఓం సింగ్, గంగారెడ్డి, వంశీ గౌడ్, శంకర్ రెడ్డి, రాజేశ్వర్, అనంద్, జగన్ రెడ్డి, అన్నం గోపి, బట్టురాఘవేందర్, మల్కాయ్ మహేందర్, మఠం పవన్ సుందర్ సింగ్ రాథోడ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల వినియోగంపై పారిశ్రామికవేత్తలకు సూచన

జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో అవగాహన

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సమాజంలో అట్టడుగున ఉన్న దళిత, గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదు గాలని అధికారులు అన్నారు. శుక్రవారం భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హైదరాబాద్ జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్, దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(డిక్కి), తెలంగాణ సహకారంతో నిజామాబాద్‌లోని పైడి కన్వెన్షన్స్‌లో పారిశ్రామికవేత్తల అవగాహన, ప్రత్యేక విక్రేతల అభివృద్ధి కార్యక్రమం జరిగింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక ప్రస్తుత పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం, బ్యాంకు రుణ సదుపాయాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో అవకాశాలు, విక్రేతల నమోదు, వ్యాపార అభివృద్ధికి అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రారంభ సమావేశంలో అతిథులకు స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ హైదరాబాద్ అధిపతి ఎస్. సురేష్ స్వాగతోపన్యాసం చేస్తూ, జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ లక్ష్యాలు, కార్యకలాపాలు, ఎస్సీ-ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. డిక్కీ తెలంగాణ అధ్యక్షుడు సీతారాం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో మరింత



అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సమన్వయం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. సాంకేతిక సమావేశం-1లో జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ అధిపతి సురేష్ జాతీయ ఎస్సీ-ఎస్టీ హబ్ ద్వారా అందించే వివిధ పథకాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో ఎస్సీ-ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న అవకాశాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, వ్యాపార అభివృద్ధికి అందిస్తున్న సహాయంపై సమగ్రంగా వివరించారు. నిజామాబాద్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సంగీత ఎంఎస్ ఎంఈలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహకారం మరియు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా అందించే సేవలను వివరించారు. నాబార్డ్ నిజామాబాద్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ప్రవీణ్ కుమార్ పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయం, రుణ సదుపాయాలు, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలపై అవగాహన కల్పించారు. సాంకేతిక సమావేశం-2లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె. రాజు బ్యాంకుల ద్వారా అందించే రుణ



సదుపాయాలు, ఆర్థిక సహాయం, వ్యాపార విస్తరణకు సంబంధించిన బ్యాంకింగ్ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ బృందం తరఫున పిట్ల బాలరాజు, పి. ఇంద్రకాంత్, ఎం. అరుణ్ కుమార్ (కన్వీనర్, డిక్కీ నెక్స్ట్‌జెన్), తిరుపతి, పి. కార్తిక్, డి. శివకృష్ణ, చి. వెంకటరమణ (కోఆర్డినేటర్, నిజామాబాద్), డిక్కి ప్రతినిధులు పాల్గొన్నారు.

మాతృ మరణాలను తగ్గించండి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని మాత శిశు ఆరోగ్యం విభాగం ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశా మందిరంలో మాత శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మూడు పీహెచ్సీల దుబ్బ, కల్లెడ, అర్సపల్లి మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రైత్య ఆరోగ్య శాఖ అధికారిని డా. రాజశ్రీ మాట్లాడుతూ ప్రసవాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు , ఏరియా ఆసుపత్రిలు, ప్రభుత్వ సాధరన ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు, నమోదు చేసుకొని నాణ్యమైన సేవలు , అందించాలన్నారు. ప్రమాదకర లక్షణాలను ముందుగానే గుర్తించాలని, రక్తహీనతను, హైపర్ టెన్షన్, హెక్లాం సీయా ను, ఎడిమాను, పి పి హెచ్ ను మొదలగు లక్షణాలను ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విద్య, డీ ఐ ఓ డాక్టర్ అశోక్,డాక్టర్ శివ శంకర్ ,డాక్టర్ సుస్మిత అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఉమా, డాక్టర్ కీర్తి, డాక్టర్ శిఖరా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టరు సుసేన, డాక్టర్ అజ్మతున్నిసా, డాక్టర్ ప్రకాష్, ఎస్ ఓ రాజేశ్వర్, డీహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు , వివిధ పిఎస్సి లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు ఉచిత కుట్టుమిషన్ అందజేత...



రుద్రూర్, బతుకమ్మ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు తన నిత్య జీవనం సాగించడానికి సహకారంగా లయన్ శ్యామ్ సుందర్ పహాడే సహకారంతో శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్ ను అందజేశారు. కుట్టుమిషన్ ఉంటే ఇంటి వద్దనే కుట్టు పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకోవచ్చని, ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి పొందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని, లయన్స్ క్లబ్ ఎప్పుడూ పేదలకు, అవసరంలో ఉన్నవారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. కుట్టుమిషన్ అందుకున్న మహిళ లయన్ శ్యామ్ సుందర్ పహాడే, లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్లోమింగ్ బర్డ్స్ స్కూల్‌లో

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్...



బోధన్, బతుకమ్మ : బోధన్ పట్టణంలోని బ్లోమింగ్ బర్డ్స్ స్కూల్లో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ హాజరయ్యారు. ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ, ఆధునిక వంటలను తయారు చేసుకుని వచ్చారు. విద్యార్థులు చేసిన వివిధ రకాల వంట పదార్థాలను పరిశీలించారు. ఇలాంటి కార్యక్రమాలు సామూహిక చైతన్య భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫయాజ్ అలీ, ఇంచార్జ్ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ పోటీలో
ఏర్గట్ల విద్యార్థుల ప్రతిభ




ఏర్గట్ల,బతుకమ్మ: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన సాహిత్య పోటీలలో ఏర్గట్ల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సంపాదిం చుకున్నారు. గేయం విభాగంలో తెలంగాణ తల్లి గొప్పతనం అనే అంశం మీద గేయం రాసి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని పదవ తరగతి చదువుతున్న నూనె శ్రీనిధి గెలుచుకుంది.కథావి భాగంలో వేప పువ్వు బెల్లం అనే కథను రాసి ప్రోత్సాహక బహుమతిని 9వ తరగతి చదువుతున్న పెరక రాజేష్ గెలుచుకున్నారు.వీరికి త్వరలోనే హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి బాలాచారి గారు మరియు ఇతర పెద్దల చేతులమీదుగా నగదు బహుమతిని, జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందుకుంటారని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలియజేశారు.సాహిత్య అకాడమీ బహుమతులు సంపాదించిన విద్యార్థులను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి,గ్రామ సర్పంచ్ కోలిప్యాక ఉపేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

బాలలే దేశ భవిష్యత్తు

బ్యాంక్ మేనేజర్ గోలి మనూష



ఆర్మూర్, బతుకమ్మ: బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఎన్డిసిసిబి బ్యాంక్ మేనేజర్ గోలి మనూష సూచించారు. ఎన్ డి సి సి బి బ్యాంక్ లిమిటెడ్,ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థుల అభ్యున్నతి, విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తోందని చెప్పారు. విద్యతో పాటు నైతిక విలువలు, సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులను అందజేశారు.104 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న బ్యాంక్, భవిష్యత్ తరాల అభివృద్ధికి సైతం తన వంతు తోడ్పాటును అందించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు జె. శోభారాణి, భూమేశ్వర్, మున్నావర్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి వైకుంఠ రథం వితరణ..

రూ.3 లక్షల విలువైన రథాన్ని అందించిన కోనాపూర్ ఉపసర్పంచ్ ఉదయ్..



కమ్మర్‌పల్లి, బతుకమ్మ: కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మోర్తాడ్ ఉదయ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని రూ.3 లక్షల విలువైన వైకుంఠ రథాన్ని కోనాపూర్ గ్రామానికి వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు మృతదేహాన్ని అంత్యక్రియల కోసం దూర ప్రాంతానికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను గుర్తించి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా వైకుంఠ రథాన్ని అందించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.జన్మదినం సందర్భంగా వ్యక్తిగత వేడుకలకు పరిమితం కాకుండా గ్రామానికి ఉపయోగపడే సేవా కార్యక్రమం చేపట్టిన ఉపసర్పంచ్ ఉదయ్‌ను గ్రామస్థులు అభినందించారు.ఆయన సేవాభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

నెమలీలను చంపిన ఐదుగురి అరెస్టు



ఆర్మూర్, బతుకమ్మ : వన్యప్రాణులను వేటాడిన, చంపిన, విక్రయించిన ఎవరైనా వారిపై కఠిన చర్యలు చేపడుతామని బాల్కొండ ఎస్సై, యాసీన్ అరాఫత్ అన్నారు. బాల్కొండ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం విలేకరుల సమావేశం ఎస్సై యాసీర్ అరాపత్ మాట్లాడుతూ బాల్కొండ శివారు ప్రాంతంలో పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా ఇండియన్ పెట్రోల్ బంక్ వెనకాల గుర్తుతెలియని వ్యక్తులు జాతీయ పక్షులను వేటాడి విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. కొంతమంది వ్యక్తులు ఒక తెల్లని సంచి పట్టుకొని వస్తున్నారని, పోలీసులను చూసి గమనించి పారిపోవడానికి ప్రయత్నం చేయగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వారిలో సంగీల నరసింహ, మేరీ కల్ అంకంరావు, మేకల రామయ్య, మెలిక కళ్యాణ్, మెరిక అంకంరావు లను పట్టుకొని పరిశీలించగా ఒక తెల్లని సంచి లో రెండు జాతీయ పక్షులైన నెమలీలు చనిపోయి ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి వేటకు సంబంధించిన ఒక వల, ఒక టార్చ్ లైట్, ఒక బ్యాటరీ ఉన్నాయని వారు అడవి జంతువులను, వన్య ప్రాణులను, పశువులను వేటాడే గ్యాంగ్ అని ఎస్సై తెలిపారు. జాతీయ పక్షులను వేటాడి చంపిన అయిదుగురు వ్యక్తులపై, వైల్డ్ లైఫ్ అనిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద



కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు నిందితులను హాజరు పరిచినట్లు బాల్కొండ ఎస్సై తెలిపారు. ఎక్కడైనా, ఎవరైనా వన్య ప్రాణులను వేటాడితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.

సైక్లింగ్ యాత్రను ప్రారంభించిన డా. పైడి ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి, బతుకమ్మ : సపాలా ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హెచ్ సీజీ నిర్వహిస్తున్న 4వ ఎడిషన్ కాశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ ఎక్స్‌పెడిషన్‌ను హైదరాబాద్‌లో డా. పైడి ఎల్లారెడ్డి జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 3,700 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణంలో భాగంగా హైదరాబాద్ నుంచి 10 మంది సైక్లిస్టులు పాల్గొంటుండగా, వారిలో ఒక మహిళా సైక్లిస్ట్ కూడా ఉండటం విశేషం. గత మూడు విడతల్లో సుమారు 50 మంది ఈ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అన్నారు. ఆరోగ్యకరమైన భారతదేశం -- మాదకద్రవ్య రహిత సమాజం



లక్ష్యంగా ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే స్ఫూర్తితో, కేంద్ర ప్రభుత్వ నశా ముక్త్ భారత్ అభియాన్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ఈ సైక్లింగ్ యాత్ర కొనసాగనుందన్నారు. యువత సైక్లింగ్, క్రీడలు, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాలను అలవర్చుకోవాలని, మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని డా. పైడి ఎల్లారెడ్డి ఆకాంక్షించారు. దేశ ఐక్యతను చాటుతూ, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే ఈ మహత్తర సైక్లింగ్ యాత్రలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

సూపర్ బ్రెయిన్ యోగతో చురుకుధనం

నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ :సూపర్ బ్రెయిన్ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని, ఈ విషయం పరిశోధనల ద్వారా తేలిందని అంతర్జాతీయ గుంజీళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు అన్నారు. శుక్రవారం నిజామాబాద్ మండలంలోని కాలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్-నేత ఆధ్వర్యంలో " సూపర్ బ్రెయిన్ యోగా" అంశంపై రాష్ట్ర అవార్డు గ్రహీత, గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకులుగా పేరొందిన అందె జీవన్ రావు వర్క్ షాప్ ను నిర్వహించినారు. ఆ పరిశోధనా వివరాలను పవర్!పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులు, స్కూల్ స్టాఫ్ కు వివరించారు. సూపర్ బ్రెయిన్ యోగా ప్రతినిత్యం చేయడం వలన విద్యార్థులలో జ్ఞాపక శక్తి, అభ్యసనం, సృజనాత్మకత, జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, సమస్యా పరిష్కారం, వ్యాధి నిరోధకశక్తి, మొదలైనవి పెంపొంది, సమస్యలు,ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఉదయం సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన రోజంతా పదునైన మనసుతో రోజువారీ కార్యక్రమములలో చురుకుగా పాల్గొనవచ్చునని తెలిపారు . అనంతరం విద్యార్థులు మరియు సిబ్బందిచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య మాట్లాడుతూ విద్యార్థులు సూపర్ బ్రెయిన్ యోగా ను ప్రతి రోజు ఆచరిస్తూ మేధో సంపత్తిని మరియు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించినారు. విద్యార్థుల సందేహాలకు అందె జీవన్ రావు సమాధానాలతో నివృత్తి చేసినారు. అందె



జీవన్ రావును సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించినారు. కార్యక్రమంలో భాగంగా విశ్రాంత డివిజనల్ పంచాయత్ అధికారి సురేందర్, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్రను వివరించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శోభా రాణి, విజయ, శేష, శ్రీమన్నారాయణాచార్య, సత్యం, క్లబ్ పీఎస్ టీలు, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర దేవత శ్రీ చండికా దేవికి సారే సమర్పణ



కార్తీక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పెద్దగంటి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

భీమ్ గల్, బతుకమ్మ : భీమ్ గల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాస బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శుక్రవారం క్షేత్రదేవత శ్రీ చండికా దేవి (పెద్దగంటి ఎల్లమ్మ తల్లి)కి ప్రత్యేక పూజలను నిర్వహించి, భక్తిశ్రద్ధలతో అర్చకులు



సారేను సమర్పించారు. ఇందులో భాగంగా ఉదయం 9 గంటలకు భీమ్ గల్ పట్టణంలోని గ్రామాలయం నుంచి మహిళలు మంగళహారతులు, బాజాభజంత్రీల నడుమ సాంప్రదాయబద్ధంగా సారెను ఊరేగింపుగా తీసుకువచ్చారు. సువాసినులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పాటలు, మంగళహారతులతో ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నూతన చీర, సారెలను సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో



బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైభవంగా జరగాలని, భక్తులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. కార్తీక మాసంలో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు క్షేత్రదేవతకు సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని, ఈ కార్యక్రమం ద్వారా ఆలయ ఉత్సవాలకు ఆధ్యాత్మిక శోభ చేకూరిందని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

మండల అభివృద్ధికి ఎంపీ ధర్మపురి అర్వింద్ భారీ నిధుల కేటాయింపు

28 అదనపు తరగతి గదులకు రూ.4.20 కోట్లు..

ఎంపీ ల్యాడ్స్ ద్వారా రూ.17.70 లక్షలు మండలానికి మొత్తం రూ.4.37 కోట్ల 70 వేల నిధులు మంజూరు

బీజేపీ మండల అధ్యక్షులు అరే రవీందర్

భీమ్ గల్, బతుకమ్మ :నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ భీమ్ గల్ మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు మంజూరు చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ భీమ్ గల్ మండల శాఖ తరపున మండల పార్టీ ప్రెసిడెంట్ అరె రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ వీబీ-జీ రామ్‌జీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 28 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.4 కోట్ల 20 లక్షలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులకు రూ.17 లక్షల 70 వేలు మంజూరు చేయడంతో భీంగల్ మండలానికి మొత్తం రూ.4 కోట్ల 37 లక్షల 70 వేల నిధులు సమకూరాయన్నారు. విద్యారంగ అభివృద్ధికి రూ.4.20 కోట్లు వీబీ-జీ రామ్‌జీ పథకం కింద ఒక్కో అదనపు తరగతి గది నిర్మాణానికి రూ.15 లక్షల చొప్పున మొత్తం 28 తరగతి గదుల నిర్మాణానికి రూ.4.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో భాగంగా పిప్రి గ్రామానికి 2, కుప్కాల్ గ్రామానికి 1, చెంగల్ గ్రామానికి 3, బడాభీంగల్ గ్రామానికి 4, దేవక్కపేట గ్రామానికి 2, జాగిర్యాల్ గ్రామానికి 3, ముచ్కూర్ గ్రామానికి 1, పల్లికొండ గ్రామానికి 6, బెజ్జోర గ్రామానికి 3, మెండోర గ్రామానికి 3 అదనపు తరగతి గదులు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరతను అధిగమించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడనున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ఈ కేటాయింపులు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనకు ఎంపీ ల్యాడ్స్ ద్వారా రూ.17.70 లక్షలు నిధుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ.17.70 లక్షలు మంజూరయ్యాయన్నారు . ఇందులో కుప్కాల్ గ్రామంలోని గిరిజన సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.4.95 లక్షలు, ముచ్కూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.4.95 లక్షలు కేటాయించారన్నారు.పురానిపేట, చెంగల్ గ్రామాలకు ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుకు ఒక్కొక్క గ్రామానికి రూ.1.30 లక్షల చొప్పున, బాచన్‌పల్లి గ్రామానికి రూ.1.30 లక్షలు, కుప్కాల్ గ్రామానికి 2 ఎల్ ఈ డీ లైట్లకు రూ.2.60 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఒకే మండలానికి రూ.4.37 కోట్లకు పైగా నిధులు కేటాయించడం గొప్ప విషయమన్నారు. విద్యారంగ అభివృద్ధితో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఒకే మండలానికి రూ.4 కోట్ల 37 లక్షల 70 వేల నిధులు మంజూరు కావడం భీంగల్ మండల ప్రజలకు ఎంతో



ప్రయోజనకరమని అరే రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా భీంగల్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కు , నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి కి భారతీయ జనతా పార్టీ భీమ్ గల్ మండల శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో భీమ్ గల్ మండలంలోని గ్రామాలు, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట గంగాధర్, ఉపాధ్యక్షులు తక్కురి అంజయ్య,కొట్టాల మోహన్,బీజేవైఎం మండల అధ్యక్షులు శెట్టి ప్రేమ్చంద్, సుంకరి గంగాధర్, మల్లేల రమేష్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రమావతి వెంకటేష్, రాజ్ కుమార్, భూతు అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

ఘనంగా కల్లు గీత పారిశ్రామిక ఆర్థిక సంక్షేమ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద నిజామాబాద్ జిల్లా గౌడ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థ చైర్మన్ మోత్కూరి శేఖర్ గౌడ్ (బార్సి) జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, బాన్సువాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఇందూరు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, గౌడ సంఘం అధ్యక్షుడు గోవింద్ గౌడ్, జయశంకర్ గౌడ్, బాలరాజు గౌడ్, బొంబాయి రాజాగౌడ్, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రమణ గౌడ్, నరేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈడిని కలిసిన నిజామాబాదు డిపో యూనియన్ నాయకులు



నందిపేట్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల కోరిక మేరకు నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా విజయం సాధించిన నిజామాబాదు 1వ డిపో నాయకులు కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ రాజ్ ను శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి డిపో లోని సమస్య లపై కార్మికుల బలోపేతనం కొరకు పలు అంశాలపై చర్చ జరిపినట్లు సమాచారం నూతనంగా ఏడిసి. టీఐ 2,3, ప్రమోషన్లు త్వరగా కేటాయించి వారికీ తగిన ప్రాధాన్యత ఇస్తూ కార్మికులు లపై ఎలాంటి పని ఒత్తిడి లేకుండా చూస్తూ రోజుకు 8గంటల పనిని వెంటనేఅమలు అయ్యేలా చూడాలిఅని కోరుతూ అవుట్సోర్సింగ్ డ్రైవర్లను కండక్టర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా విధుల్లోకి చేర్చుకోవాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కార్మికులపై దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోని కార్మికులకు తగిన భద్రత కల్పించి వారి మనో ధైర్యాన్ని పెంపొందించే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమం లొ రాష్ట్ర కార్యదర్శి మురళి, వందేమాతరం శ్రీనివాస్, జోనల్ అధ్యక్షులు జీఎస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాక్లూర్ శేఖర్, జోనల్ సెక్రెటరీ మన్మోహన్, డిపో సెక్రటరీ ఎం సురేందర్, డిపో అధ్యక్షులు మాణిక్యం పాల్గొన్నారు

వర్గపోరాటాలను తీవ్రతరం చేయడమే కమ్యూనిస్టుల కర్తవ్యం





శ్రమజీవులకు రాజ్యాధికారం సాధించడమే కమ్యూనిజం లక్ష్యం

-- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రాంచందర్, కె. రమ

సిరికొండ, బతుకమ్మ :వర్గపోరాటాలను తీవ్రతరం చేయడం, శ్రమజీవులను సంఘటితం చేసి దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం ఉద్యమాలను బలోపేతం చేయడమే కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యమని, శ్రమజీవులకు రాజ్యాధికారం సాధించడమే కమ్యూనిజం అంతిమ లక్ష్యమని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రాంచందర్, కె. రమ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని అమరుడు కామ్రేడ్ కర్ణాటి యాదగిరి మీటింగ్ హాల్‌లో శుక్రవారం జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ అధ్యక్షతన సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్-- కామారెడ్డి సంయుక్త జిల్లా ప్లీనమ్ నిర్వహించారు. ఈ ప్లీనంలో ముఖ్య అతిథులుగా హాజరైన కేజీ రాంచందర్, కె. రమలు మాట్లాడుతూ ప్రపంచ కార్మికవర్గ విముక్తి కోసం కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్ తమ జీవితాలను అంకితం చేసి కమ్యూనిస్టు ప్రణాళికను ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. శ్రమజీవులంతా సంఘటితమై దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారని గుర్తుచేశారు. భారతదేశంలో ఇప్పటికీ విప్లవం సాధ్యం కాకపోవడానికి సరైన విప్లవ పంథాను అనుసరించకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని వారు విశ్లేషించారు. అందుకే తమ పార్టీ భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా విప్లవ పంథాను రూపొందించుకొని ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నదని, ఈ పరిస్థితులను శ్రమజీవుల విముక్తి ఉద్యమాలకు అనుకూలంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి కమ్యూనిస్టులు కృషి చేయాలని, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ఇతర కష్టజీవులను ఐక్యం చేసి శ్రమజీవుల రాజ్యాధికార స్థాపన దిశగా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, జిల్లా నాయకులు బి. దేవరాం, ఆర్. రమేష్‌లు కూడా ప్రసంగిస్తూ పార్టీ నిర్మాణం, ప్రజా ఉద్యమాల విస్తరణ, వర్గపోరాటాల బలోపేతం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ ప్లీనంలో జిల్లా నాయకులు ఎం. ముత్తెన్న, ఎస్. సురేష్, కె. రాజేశ్వర్, వి. సత్తెవ్వ, సురేష్, జి. కిషన్, వి. ప్రకాష్, డివిజన్ నాయకులు బి. బాబన్న, ఆర్. దామోదర్, బి. కిషన్, ఎం. నరేందర్, ఎం. సాయిరెడ్డి, పి. రమ, ఎ. అశోక్, బి. కిశోర్, యు. రాజన్న, ఆకుల గంగారాం, మండల నాయకులు ఎం. లింబాద్రి, ఎస్. కిశోర్, ఎం.డి. అనీష్, ఆర్. పుష్పలత, ఎం. నారగౌడ్, జె. బాల్ రెడ్డి, కె. ఆసిస్, పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు నిఖిల్, డివిజన్ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చాలని డీఈవోకు వినతి



భీమ్‌గల్, బతుకమ్మ :భీమ్ గల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మల్లెల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం డీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల లక్ష్మణ్, మైనార్టీ అధ్యక్షుడు కలీం, 7వ వార్డు కౌన్సిలర్ అంజూమ్ అలీ, సీనియర్ నాయకుడు అతిక్‌లు డీఈవో సాయిగౌడ్ ను కలిసి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. తక్షణమే ఉపాధ్యాయుల కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

నిజామాబాద్ సిటీ,బతుకమ్మ : జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బెస్సన్ రాజు ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గంలోని గూపన్ పల్లి డివిజన్ లో గల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ను జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి విచ్చేసి జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని కొనియడారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ చేసిన పోరాటం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన అందించిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. చాచా నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారని, అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఆయన ఆశయాలైన లౌకికవాదం, సమానత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నెహ్రూ చూపించిన మార్గంలో నడుస్తూ దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామని, ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన వారిలో ముఖ్య పాత్ర వహించారన్నారు.ఈ సందర్భంగా 150 పిల్లలకు స్టేషనరి అందిచారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు



యాదగిరి, డీసీసీ జనరల్ సెక్రెటరీ బున్నే రవి, హెడ్ మాస్టర్ రమా దేవి,వీడీసీ అధ్యక్షులు శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ నరేందర్, డీసీసీ సెక్రటరీ దుడ్డు సందీప్, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్యామ్, చందు, ముజాఈద్, 3వ డివిజన్ సెక్రటరీ మంగలి పోతన్న, ఖయ్యూమ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.